www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 25, జూలై 2024 పేజీలు: 04



## ఉద్యమకారుల సంఘం

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా

# విష్ణువర్ధన్ గౌడ్..

- నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా విష్ణువర్ధన్ గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 250గజాల ఇంటి స్థలం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని కోరుతూ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి, ఉమ్మడి మిగతా 2లో..

## జిల్లాలో ప్రతీ ఎకరాకూ సాగు

# నీరందిస్తాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్, (చారగొండ వెంకటేష్) జూలై 24:

నాగర్ కర్నూల్ జిల్లా గుడిపల్లి రిజర్వాయర్ నుంచి బుధవారం కల్వకుర్తి ఎస్ఐఎస్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎస్ఐఎస్)లోని నాగర్ కర్నూల్ జిల్లాలోని గుడిపల్లి గట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయ ర్ నుంచి ఆయకట్టుకు రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు బుధవారం మిగతా 2లో..



## ఆదివాసీ, గిరిజన పోడు భూములపై

# అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ గళం



- తండాలు, గుడాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు అల్లాడుతున్నారు
- అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

2లో..

## తొర్రూర్ డిపోలో ప్రమాద రహిత

# వారోత్సవాలు..




4వ పేజీలో..


వనపర్తి : దిష్టిబొమ్మ దహనం

## ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా విష్ణువర్ధన్ గౌడ్



(మొదటిపేజీ తరువాయి..)

10 జిల్లాలకు ఇన్చార్జీలను నియమిస్తూ ఈనెల 21న నియామక పత్రాలు అందజేశారు.కాగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ గౌడ్ తెలంగాణ ఉద్యమ తొలినాళ్ల నుంచి ఎంతో చురుకుగా పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైళ్లకు వెళ్లారు. అదే సందర్భంలో ఉమ్మడి పాలమూరు విద్యార్థి ఉద్యమ జేఏసీ అధ్యక్షులుగా పనిచేశారు. విష్ణువర్ధన్ గౌడ్ సేవలను గుర్తిస్తూ తెలంగాణ ఉద్యమకారుల వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఉమ్మడి జిల్లాకు ఆయనను అధ్యక్షులుగా నియమించడంతో పలువురు అభినందించారు.



## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 24:**

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హనుమాన్ శేందే. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు తరువాత హాస్పిటల్లో పంపిణీ కార్యక్రమం చేసినారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి ఎంపీపీ విజయ్ తదితరులు టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరందిస్తాం..



(మొదటిపేజీ తరువాయి..)

మోటార్లకు ప్రత్యేక పూజ చేసి నీటిని విడుదల చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలోని 3.65 లక్షల ఎకరాల ఆయకట్టులో మూడింట రెండు వంతులకు పైగా గుడిపల్లిగట్టు రిజర్వాయర్ నుంచి నీరు అందుతోంది. రిజర్వాయర్ నుంచి నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రధాన కాల్వలకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శాసనసభ్యుడు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మోఘ రెడ్డిలతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. పంపుల ద్వారా ప్రతిరోజు 650 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్ కర్నూల్ నియోజకవర్గం రైతులకు వాన దేవుడి దయతో రెండు పంటలకు సాగునీరు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందుకు ముఖ్యమంత్రి కృత నిక్షయంతో ఉమ్మడి జిల్లాల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యేలంతా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కృష్ణమ్మకు పూలతో స్వాగతం పలికారు. జిల్లాలోని రైతంగానికి శశ్యామలంగా సాగునీరందాలని దేవుని ప్రార్థించారు. అంతకు ముందు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశమై నీటి లభ్యత విద్యుత్ వినియోగం తదితర అంశాలపై కులంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఎస్సీ సత్యనారాయణ రెడ్డి, ఈఈ రవీందర్, ఎస్వీఎన్ కంపెనీ ఎండి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు రాబట్టడంలో సర్కార్ విఫలం

- కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి.
- ప్రేక్షకులుగా చూస్తున్న బీజేపీ ఎంపీలు
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్

**మిర్యాలగూడ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 24:**

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేతి ఇస్తూ నిధులు కేటాయించకపోవడానికి తెలంగాణ బిజెపి ఎంపీలు ప్రేక్షకులుగా చూస్తూ ఉండడం బడ్జెట్ కేటాయింపుల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలమయ్యారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చులకన భావన వ్యక్తం చేయడం తగదన్నారు. కేంద్రంలో అధికారం రావడానికి 8 పార్లమెంటు స్థానాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం వివక్షతకు గురికావడానికి బిజెపి ఎంపీలు ఏ విధంగా స్వీకరించారు చెప్పాలన్నారు. పైగా బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు మాట్లాడడం శోచనీయమన్నారు. అన్యాయం జరిగిన రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతినిధులుగా ఉండి ఇలా చేయడం తగదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అన్యాయంపై గట్టిగా నినదించాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలపై సమానమైన ప్రేమ వ్యక్తం చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వడ్డబోయిన సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## తాగునీటి సమస్యకు 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి ( నేటి ఫోకస్ న్యూస్) జూలై 24:



మెదక్ జిల్లా రామంపేట పట్టణంలోని TSWRDC మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సరైన త్రాగునీరు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మెదక్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి వారి సమస్యలు తెలుసుకుని ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం బుధవారం కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థుల సమక్షంలో కు 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని కాంటారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఆర్థిక సహాయం అందజేయడంతో కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు శాలువాతో సన్మానించి పూల గుచ్చాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదగిరి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, స్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:



తెలంగాణ రాష్ట్ర ఐటీ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఐటీ రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో చూపించిన నాయకుడు మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి బిఆర్ఎస్ ఎల్ పి కార్యాలయంలో జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





## దన్నారం ప్రశాంత్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు బోనాలు జాతర

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై : 24

సంగారెడ్డి పట్టణంలో ని రాజంపేటలో ఆషాడ మాసం పురస్కరించుకొని మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు దన్నారం ప్రశాంత్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘ బోనాల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.... ఈ బోనాల ఊరేగింపును పోతురాజుల నృత్యాలతో ఆటపాటలతో భవాని మాత దేవాలయం వరకు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు.....

ఈ కార్యక్రమంలో దన్నారం చంద్రయ్య, టేకులపల్లి ఆనంద్, శ్రీనివాస్, మల్లేష్, శేఖర్, టేకుల కృష్ణ, నాగరాజ్, ముత్యం, రాజ్ కుమార్, పోచంపల్లి అనంతయ్య మరియు దన్నారం కుటుంబ సభ్యులు,టేకుల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





### – కేకులు, స్వీట్లు పంచుతూ సంబరాలు చేసిన పార్టీ నేతలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకర్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూలై 24:

బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ నేతలు, కార్యకర్తలు కేకులు కట్ చేసి స్వీట్లు పంచుతూ జన్మదిన వేడుకల్లో మునిగితేలేరు. బుధవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, పార్టీ నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, చింత చందు, ఖలీల్ ఖాన్, పానుగంటి కరుణాకర్, రేణయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు, జానీ, జిమ్ రాజు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు అధికంగా పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ముప్వ విజయ్ బాబుకు ఆర్థిక శుభాకాంక్షలు

### తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాదిగ..

### గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు దొమ్మాటి నాగమణి మాదిగ

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 24:

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా విజయ్ బాబు పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తన చాంబర్ తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ మాదిగ దంపతులు పాల్గొని, పూల బోకే శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ యొక్క చైర్మన్ పదవిని సమర్థవంతంగా నిర్వహించి రాబోయే రోజుల్లో ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో మరెన్నో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## పది రోజులలో కళ్యాణ మండపం పనులు ప్రారంభించాలి

### కళ్యాణ మండపం నిర్మించకపోతే దేవాలయం డెవలప్మెంట్ కమిటీ రాజీనామా చేయాలి.

### నూతన కమిటీ వేసి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చొరవ తీసుకుంటాం: బద్రీనాథ్ యాదవ్



ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 24:




శ్రీ పెరుమళ్ళ వెంకటేశ్వర స్వామి టెంపుల్ స్థలంలో కళ్యాణ మండపాన్ని తక్షణమే నిర్మించాలని, లేనిపక్షంలో కమిటీ రద్దు చేయాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ అన్నారు. బుధవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కళ్యాణ మండపం స్థలాన్ని పరిశీలించిన అనంతరం బద్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గం 150వ డివిజన్ లోని శివాజీ నగర్, కోనేరు వీధి, పెరుమళ్ళ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో 2021 సంవత్సరంలో అప్పటి దేవాలయ కమిటీ సభ్యులు, కళ్యాణ మండపం కట్టిస్తామని శిలాఫలకం పెట్టి శంకుస్థాపన కూడా చేశారని, అప్పటినుండి ఇప్పటివరకు ఏలాంటి అభివృద్ధి పనులు జరగలేదని కేవలం శిలాఫలకం వరకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయ డెవలప్మెంట్ కమిటీ పది రోజులలో కళ్యాణ మండపం పనులను ప్రారంభించాలని, లేనిపక్షంలో కమిటీని రద్దు చేసి, రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్లి కమిటీని పూర్తిగా రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేసి పనులను ప్రారంభం అయ్యేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం మహేష్, వెంకట్ రావు, సాయి ముదిరాజ్, నరేందర్, రవి, స్వామి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

